స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

బిఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ

శామ్, ఆగష్టు14(కెరటం ప్రతినిధి)

ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే ఈరోజు మన అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు. బ్రిటిష్ వారి దాస్య శృంఖలాల నుండి భారత ప్రజలకు విముక్తుని కలిగించిన స్వాతంత్ర్య సమరయోధులు అందరినీ గుర్తించుకోవాల్సిన అవసరం ఉన్నదని బిఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ తెలిపారు. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, లాలాలజపతిరాయ్, జవహర్ లాల్ నెహ్రూ,సుభాష్ చంద్రబోస్, బాలగంగాధర్ తిలక్ ఇలా ఎందరో మహానుభావుల జీవితాల త్యాగ ఫలితమే మనము అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని తెలిపారు. బ్రిటిష్ వారు మన దేశ సంపదను కొల్లగొట్టి, భారతీయులను బానిసలుగా చూస్తున్న సమయంలో హింసా మార్గం ద్వారా కాకుండా, అహింసా మార్గం ద్వారానే స్వాతంత్ర్యం సాధించాలని దేశ ప్రజలందరికీ

తెలియజెప్పి, మహాత్మా గాంధీ స్వాతంత్ర్యం రావడంలో, దేశప్రజలను చైతన్యపరచిన తీరు ఎప్పటికీమరవలేమని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన త్యాగధనులకు హృదయపూర్వక నివాళ్లు అర్పిస్తూ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బ్రిటిష్ పాలకుల చేతిలో బందీ అయిన మన దేశాన్ని విముక్తి చేయడానికి స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టడానికి ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడారన్నారు. నాటి పోరాట వీరులు, జాతీయ ఉద్యమ నాయకులకు దేశంపట్ల ఉన్న నిబద్ధత, దేశభక్తి వల్లనే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. మహాత్మా గాంధీకి తోడుగా ఎందరో మహానుభావులు అందరూ ఏకతాటిపై సాధించిన విజయమే మన భారత దేశ స్వాతంత్ర్యం అని, మనకు స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో ప్రతి ఇంటిపై మన జెండా రెపరెపలాడాలి, మన దేశ ఘన కీర్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ కోరారు.

మాస్కోలో 'బిగ్ సిటీస్ ఇన్ మాస్కో'

ఫొటో ఎగ్జిబిషన్

హైదరాబాద్, ఆగష్టు14(కెరటం ప్రతినిధి)

'టెరిటరీ ఆఫ్ ది ఫ్యూచర్ మాస్కో 2030'లో భాగంగా మాస్కోలో 'బిగ్ సిటీస్ ఇన్ మాస్కో' ఫొటో ఎగ్జిబిషన్, వీడియో ఆర్ట్ కాంటెస్ట్ 'వావ్ మాస్కో' నిర్వహించనున్నారు. ఈ రెండు ఈవెంట్‌లు ఆగస్టు 1వ తేదీ నుంచి 8 వరకు జరగనున్నాయి. ఈ ఎగ్జిబిషన్‌కు బ్రిక్స్ దేశాల నుంచి ప్రసిద్ధ ఫొటోగ్రాఫర్‌లు రానున్నారు. టామ్ లిస్బోవా, లియు జియోక్సియా, లెటిటియా లాంపెర్ట్, అలెగ్జాండర్ పెట్రోస్యాన్, బ్రెజిల్, ఇండియా, చైనా, రష్యా, దక్షిణాఫ్రికా నుంచి పద్నాలుగు మంది హాజరుకానున్నారు. వీడియో ఆర్ట్ కాంటెస్ట్ వావ్ మాస్కో విజేత నగరంపై షార్ట్ ఫిల్మ్ తీయనున్నారు. ఈ ఈవెంట్‌ను ఫొటో వీసా ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ ఫోటోగ్రఫీ ఆర్ట్ డైరెక్టర్, అనేక అంతర్జాతీయ ఫొటోగ్రఫీ, కాంటెంపరరీ ఆర్ట్ ఎగ్జిబిషన్‌ల మోడరేటర్ ఇరినా చ్మిలేవా నిర్వహించనున్నారు. ఎగ్జిబిషన్తో పాటు ఫోరమ్ ఫెస్టివల్ అతిథులు ప్రాజెక్ట్ క్యూరేటర్, ఫొటోగ్రాఫర్‌లతో పబ్లిక్ లెక్చర్లు, మాస్టర్ క్లాసులు ఉంటాయి. వీరు ఫొటోగ్రఫీ విభిన్న శైలులు, సాంకేతికతలపై మాట్లాడతారు. ఈ ఫొటో ఎగ్జిబిషన్‌లో పాల్గొనే వారు మాస్కో చిత్రాలను తీసుకుంటారు. ఇది తరువాత రాజధానిపై ఒక పుస్తకం రాయడానికి ఆధారం కానుంది.

ఈ ఎగ్జిబిషన్ ఆగస్టు 8న జర్యాదే పార్క్ దగ్గర 'అండర్‌గ్రౌండ్ మ్యూజియం' లో జరగనుంది. ఈ ఎగ్జిబిషన్ సందర్శకులకు అందుబాటులో ఉంటుంది.

మాస్కోలోని తొమ్మిది ఇతర ప్రదేశాలను కవర్ చేస్తుంది. వీటిలో ప్రతి ఒక్కటి పాల్గొన్న వారి పనిని హైలైట్ చేస్తుంది. వీడీఎన్కేహెచ్ మూడు సైట్‌లలో అర్బత్ స్ట్రీట్‌లో క్రాస్నాయ ప్రెస్న్యా పార్క్, 'త్రీ వోక్జాలా, డిపో ఫుడ్‌మాల్ ఉన్నాయి. బ్రిక్స్ ఫోటోగ్రాఫర్‌ల లెన్స్‌ల ద్వారా ఈ చిత్రాలు రానున్నాయి. ఆగస్టు 10,11 తేదీలలో జర్యాదే పార్క్‌లోని స్మాల్ యాంఫి థియేటర్‌లో 'జోలోటోయ్ కోలోస్'' ఫౌంటెన్ సమీపంలో వినోద ప్రదేశం, సినిమా మ్యూజియం స్క్వేర్, ఒస్టాంకినో పార్క్ దక్షిణ ద్వారం 'సెవర్నీ చెర్టానోవో' జిల్లాలో, పోక్రోవ్స్కీ, యౌజస్కీ బౌలేవార్డ్‌లలో జరగనున్నాయి.

ప్రఖ్యాత ఫోటోగ్రాఫర్‌లతో పాటు భారతదేశం, చైనా, ఇండోనేషియా, బ్రెజిల్, రష్యా నుంచి పది మంది ఔత్సాహిక చిత్ర నిర్మాతలను కూడా మాస్కో స్వాగతించనుంది. ఫోరమ్ ఫెస్టివల్ 'టెరిటరీ ఆఫ్ ది ఫ్యూచర్ మాస్కో 2030' ఫ్రేమ్‌వర్క్‌లో నిర్వహించనున్న వావ్ మాస్కో వీడియో ఆర్ట్ కాంటెస్ట్‌లో వీరు ఫైనలిస్టులుగా ఉంటారు. 12 దేశాల నుంచి 294 మంది నుంచి ఫైనలిస్టులు ఎంపిక జరుగుతుంది. అంతర్జాతీయ జ్యూరీ ఆగస్టు 15న వేడుకలో విజేతను నిర్ణయిస్తారు. వీరి కోసం మాస్టర్ తరగతులు ఉంటాయి. అక్కడ నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకోవడానికి, సొంత ప్రాజెక్టులపై సలహాలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. విజేతకు బహుమతితో పాటు మాస్కో గురించి ఒక లఘు చిత్రాన్ని రూపొందించే అవకాశం ఇస్తారు. మాస్కో ఇంటర్నేషనల్ ఫిల్మ్ వీక్‌లో భాగంగా ఈ చిత్రాన్ని ఆగస్ట్ 24న జర్యాదే పార్క్‌లోని స్మాల్ యాంఫి థియేటర్‌లో ప్రదర్శించనున్నారు.

'భవిష్యత్ భూభాగం మాస్కో 2030' అనేది మెగా సిటీ, అర్బనిజం, ఆవిష్కరణల అభివృద్ధికి అంకితమైన ఫోరమ్ ఫెస్టివల్ ఇది. ఈ ఫెస్టివల్ 39 రోజుల పాటు జరగనుంది. ఆవిష్కరణలు, మాస్కో ఆధారిత తయారీదారుల విజయాలు, పట్టణ ప్రణాళిక, ఆర్థిక వ్యవస్థ విజయాలు, రవాణా అభివృద్ధికి ప్రణాళికలు, ఆరోగ్య సంరక్షణ, విద్యలో అధునాతన సాంకేతికతలు, సృజనాత్మక పరిశ్రమలు, క్రీడలు, మాస్కోవైట్స్ అతిథుల కోసం వేచి ఉన్నాయి.

ఎందరో త్యాగాల

ఫలితమే స్వాతంత్ర్యం

- కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి
- 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చైర్‌పర్సన్

శామ్, ఆగష్టు14(కెరటం ప్రతినిధి)

ఎందరో త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యమని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి తెలిపారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని యావత్ దేశ ప్రజలకు కొత్తగూడెం పురపాలక సంఘం చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన త్యాగధనులకు హృదయపూర్వక నివాళ్లు అర్పించి సేవలను కొనియాడారు. బ్రిటిష్ పాలకుల చేతిలో బందీ అయిన మన దేశాన్ని విముక్తి చేయడానికి స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. నాటి పోరాట వీరులు, జాతీయ ఉద్యమ నాయకులకు దేశంపట్ల ఉన్న నిబద్ధత, దేశభక్తి వల్లనే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. తెల్లదొరల బానిసత్వపు సంకెళ్ల నుంచి యావత్తు భారతజాతికి స్వేచ్ఛను అందించిన శుభ దినమన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు

శామ్, ఆగష్టు14(కెరటం ప్రతినిధి)

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని యావత్ దేశ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన త్యాగధనులకు హృదయపూర్వక నివాళ్లు అర్పించారు. తెల్లదొరల బానిసత్వపు సంకెళ్ల నుంచి యావత్తు భారతజాతికి స్వేచ్ఛను అందించిన శుభ దినమన్నారు. స్వాతంత్ర్యం నాటి నుంచి నేటి వరకు ప్రజలకు సంక్షేమం అందించడంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే ఉందని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసిందని, రాష్ట్రంలో ప్రజా పాలన విజయవంతంగా సాగుతోందని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు తెలిపారు.

ఎందరో త్యాగధనుల, ఉద్యమాల ఫలితమే స్వాతంత్ర్యం

- ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు దారా రమేష్

శామ్, ఆగష్టు14(కెరటం ప్రతినిధి)

లక్షలాది మంది త్యాగధనుల ఉద్యమాల ఫలితంగానే స్వాతంత్రం సిద్ధించినదని, స్వాతంత్రం ఫలాలను మనం ఇప్పుడు అనుభవిస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్ అన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 78 సం:రాలు పూర్తి అయిన సందర్భంగా చుంచుపల్లి మండల ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దారా రమేష్ మాట్లాడుతూ.. ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాల ఫలితంగా మహాత్మా గాంధీ వంటి మహోన్నత మూర్తులు శాంతియుత పోరాటం వలన స్వాతంత్రం సిద్ధించిందన్నారు. బ్రిటిష్ వారు మన దేశ సంపదను కొల్లగొట్టి, భారతీయులను బానిసలుగా చూస్తున్న సమయంలో హింసా మార్గం ద్వారా కాకుండా, అహింసా మార్గం ద్వారానే స్వాతంత్ర్యం సాధించాలని దేశ ప్రజలందరికీ తెలియజెప్పి, మహాత్మా గాంధీ స్వాతంత్ర్యం రావడంలో, దేశప్రజలను చైతన్యపరచిన తీరు ఎప్పటికీమరవలేమని పేర్కొన్నారు.